RNI NO.: 2011/39006

# పబ్లిక్ టుడే

సోమవారం
18 ఆగస్టు 2025

మా అక్షరం జనం కోసం

అనంతపురం / శ్రీ సత్యసాయి

## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం



**తిరుమల, పబ్లిక్‌టుడే:** శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో ఆదివారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని(శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులోభాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరో రెండు రోజులు భారీ వర్షాలు



**అమరావతి పబ్లిక్ టుడే:** పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకుని కేంద్రీకృతమైందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆదివారం అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ 24 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఎల్లుండి మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని వివరించారు. దీని ప్రభావంతో రెండు రోజులు కోస్తాలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాయలసీమలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. అలాగే తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు సైతం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భారీ వర్షాలు, ఈదురు గాలులు నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించారు. ఇక ఈ వాయ్నుగుండం ఈ నెల 19వ తేదీన దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతం మధ్య తీరం దాటవచ్చని విశాఖపట్నంలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ క్రమంలో విశాఖ, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణ , బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేసింది. ఇక కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# అమాయకుడిలా నటిస్తూ..

### పాకిస్తాన్లో 30 వాట్సప్ గ్రూపులలో సభ్యుడుగా.. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..



**ధర్మవరం. పుట్టపర్తి పబ్లిక్‌టుడే:** సంచలన విషయాలు వచ్చాయని.. పాకిస్తాన్లో 30 వాట్సప్ గ్రూపులలో సభ్యుడిగా ఉన్నాడని ఎస్పీ రత్నం వెల్ల డించారు. అనంతపురం జిల్లా ధర్మవరం పట్ట ణంలో ఇటీవల అదుపులోకి తీసుకున్న ఉగ్రవాది నూర్ మొహమ్మద్‌ను పోలీసులు కదిరి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి 14 రోజుల రి మాండ్ శనివారం విధించింది తెలిసింది. భద్రతా కారణాల దృష్ట్యా పోలీసులు నూర్ మొహమ్మద్‌ను భారీ భద్రత నడుమ కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

**వాట్సాప్ గ్రూపుల్లో అభ్యంతరకర వీడియోలు**

పోలీసుల దర్యాప్తులో నూర్ మొహమ్మద్ సుమారు 37 వాట్సాప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు తేలింది. ఈ గ్రూపుల్లో ఒసామా బిన్ లాడెన్, అల్ ఖైదా, లష్కరే తోయిబా, ఇండియన్ ముజాహిద్దీన్, జైషే మహమ్మద్ వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వీడియోలు ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించేవిగా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆర్థిక మూలాలపై పోలీసుల దృష్టి**

నూర్ మొహమ్మద్ ఇటీవల ధర్మవరంలో ఒక కొత్త ఇంటిని నిర్మించుకున్నాడు. ఈ ఇంటి నిర్మాణానికి భారీగా ఖర్చు అయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆర్థిక సహాయం ఎక్కడి నుంచి వచ్చింది? దీని వెనుక ఎవరి హస్తం ఉంది అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఉగ్రవాద సంస్థల నుంచి నిధులు సమకూర్చుకుని ఇక్కడ కార్యకలాపాలు సాగిస్తున్నాడా అనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

**మరింత దర్యాప్తు కోసం కస్టడీకి కోరే అవకాశం**

నూర్ మొహమ్మద్‌పై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి, అతని ఆర్థిక లావాదేవీల గురించి, అతనితో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల గురించి వివరాలు సేకరించడానికి పోలీసులు అతనిని జ్యుడీషియల్ కస్టడీకి కోరే అవకాశం ఉంది. ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన ధర్మవరం ప్రాంతంలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఈ కేసు వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. "నిందితులను అరెస్టు చేసి కడప జైలుకు తరలించాం. పాక్‌కు చెందిన వాట్సప్ గ్రూపుల్లో నిందితుడు సభ్యుడిగా ఉన్నాడు. నూర్ మహమ్మద్ చికెన్ బిర్యానీ తయారు చేస్తూ.. అమాయకుడిలా కనిపిస్తాడు. మసీదు వద్ద యువకులకు సమాచారం చేరవేస్తున్నాడు. కౌంటర్ ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు అతడిని అరెస్టు చేశాం. కస్టడీలోకి తీసుకొని విచారిస్తాం. ఇతర గ్రూపులతో సంబంధాలపైనా ఆరా తీస్తాం. అతడు ఉగ్రసంస్థ శిక్షణకు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. నిషేధిత వాట్సప్ గ్రూప్‌లు 6, పాక్‌కు చెందిన మరో 30 గ్రూపుల్లో అతడు సభ్యుడిగా ఉన్నాడు" అని ఎస్పీ రత్న వెల్లడించారు.

# అడవి ఏనుగుల కోసం అండర్‌పాస్‌లు

### పలమనేరు అడవిలో ఎక్స్‌ప్రెస్ వే - ఏనుగుల కోసం 12 అండర్‌పాస్‌లు

**అమరావతి , పబ్లిక్‌టుడే :** వన్యప్రాణులు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన ఘటనలు ఎక్కడో ఒకచోట తరచూ జరుగుతూనే ఉన్నాయి. అభయారణ్యాలు జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో అయితే ఈ సమస్య ఎక్కువగా ఉందని అటవీ అధికారులు తెలుపుతున్నారు. ఇకపై మూగ జీవాలు రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలవ్వకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు నిర్ణయించారు. ఆ దిశగా చర్యలు కూడా చేపడుతున్నారు.

ఏనుగులు సంచరించడానికి వీలుగా 12 అండర్‌పాస్‌లు : వన్యప్రాణులకు ఎలాంటి అడ్డంకి లేకుండా సంచరించేందుకు ఎక్స్‌ప్రెస్ వే అధికారులు ప్రత్యేక మార్గాలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు 258 కి.మీ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి రూ. 17,930 కోట్లతో పనులు చేపట్టారు. ఈ హైవే జిల్లాలో చిత్తూరు పలమనేరు అడవి మార్గం గుండా వెళ్తుంది. చిత్తూరు నుంచి కర్ణాటక సరిహద్దు వరకు 65 కి.మీ దూరం పనులు జరుగుతున్నాయి. ఈ మార్గం అడవి గుండా సాగుతుంది. ఇక్కడ ఏనుగుల సంచారం ఉండటంతో వాటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మాణాన్ని చేపట్టాలని ఎక్స్‌ప్రెస్ వే అధికారులు ఆలోచించారు. చిత్తూరు నుంచి కర్ణాటక సరిహద్దు వరకు ఈ మార్గంలో ఏనుగులు సంచరించడానికి వీలుగా 12 అండర్‌పాస్‌లను నిర్మిస్తున్నారు. ఎత్తైన పిల్లర్లు నిర్మించి దానిమీద రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు.

వందకుపైగా గజరాజుల సంచారం : అలాగే తిరుపతి జిల్లాలోని కాలూరు నుంచి పీలేరు వరకు ఎన్‌హెచ్-71ను భాకరాపేట రక్షిత అడవిలో నిర్మించాల్సి ఉంది. కనుమదారిలో మొత్తం 11 కి.మీ. ఉండగా నిర్మాణంలో భాగంగా ఏనుగులు, ఇతర వన్యప్రాణుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నాలుగుచోట్ల 15 అడుగుల ఎత్తులో అండర్‌పాస్‌లు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. తిరుపతి జిల్లా పరిధిలో 30, చిత్తూరు పరిధిలో వందకుపైగా గజరాజులు సంచరిస్తుండటంతో అభివృద్ధి పనుల్లో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అటవీ అధికారులు వెల్లడిస్తున్నారు.


గతంలో జరిగిన ఘటనలు: రహదారిపై ఏనుగుల గుంపు : కొన్నినెలలుగా మన్యం జిల్లా ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ గ్రామంలోకి వెళ్లి ఏనుగులు దాడులు చేస్తాయోనని వణికిపోతున్నారు. ఇటీవల జియ్యమ్మవలస మండలం సుభద్రమ్మ వలస సమీపంలో ఏనుగుల గుంపు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చి వాహనాలపై దాడి చేశాయి. పార్వతీపురం నుంచి కురుపాం వరకు చింతపండు లోడుతో వెళ్తున్న ఓ లారీని అడ్డగించిన ఏనుగులు వాటి అద్దాలను ధ్వంసం చేశాయి. దీంతో లారీ డ్రైవర్, క్లీనర్ అక్కడినుంచి పరుగులు తీశారు. తరచూ ఏనుగుల రోడ్లపై సంచరించడం వల్ల ప్రజలు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.

రోడ్డుపై పులి సంచారం: గతంలో అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దారకొండ అటవీ ప్రాంతంలోని పెద్దపులి సంచరిస్తోందని గిరిజనులు తెలిపారు. డొంకరాయి నుంచి పాడేరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెళ్తున్న క్రమంలో దారకొండ ఘాట్ రోడ్డుపై పెద్దపులి సంచరిస్తుండగా కొంతమంది వీడియో తీయగా, ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దారకొండ ఘాటి రాదారిలోని సప్పర్ల రెయిన్ గేజ్ వద్ద పులి కనబడినట్లు గిరిజనులు పేర్కొన్నారు.



# మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

**ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ.. - డిఆర్ఓ ఏ.మలోల**



**అనంతపురం, పబ్లిక్ టుడే : –** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డిఆర్ఓ ఏ.మలోల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.న్ర్శీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్ఓ విజ్ఞప్తి చేశారు. ఈనెల 18వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుర్తు తెలియని మహిళ మృతి



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** మండల కేంద్రంలోని శివాలయం ఎదురుగా నాగలకట్ట మీద గుర్తు తెలియని మహిళ ఆదివారం మృతి చెందినట్లు బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తాడిపత్రి రోడ్డుకు గల శివాలయం ఎదురుగా ఉన్న నాగలకట్ట మీద గత 20 రోజులుగా సుమారు 65 సంవత్సరాలు కలిగిన మహిళ మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నట్లు తెలిపారు. ఇది గమనించిన చుట్టు ప్రక్కల వారు ఆమెకు ఆహారం ఇచ్చి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం రోజు మాదిరిగానే చుట్టు ప్రక్కల వారు ఆమెకు ఆహారం ఇచ్చేందుకు వెళ్లి చూడగా సదరు మహిళ మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆమెకు సంబంధించిన వివరాలు ఏవీ తెలియలేదన్నారు. ఈమె గురించి తెలిసిన వారు వివరాలు తెలిసిన యెడల బత్తలపల్లి ఎస్ఐ 9440796833 నెంబర్ కు తెలపాలని ఆయన కోరారు.

## సెప్టెంబరు 5 నుండి శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుచానూరు పబ్లిక్ టుడే :** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, మృత్సం గ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగు తుం టాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాల లో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 5వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ. 750/– చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు ) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు, పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4వ తేదీన అంకురార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 5వ తేదీ అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 5, 6, 7వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 2వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు.


## హెూటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి పబ్లిక్ టుడే: తిరుపతి కేంద్రంలోని భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించబడుతున్న స్టేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ మరియు అప్లైడ్ న్యూట్రిషియన్ 2025–2026 సంవత్సరానికి హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంద్రప్రదేశ్ టూరిజం అథారిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి.ఎస్.సి (హెచ్ అండ్ హెచ్.ఎ) 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్ లో 40 శాతం పైబడి మార్కులు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. క్రాఫ్ట్ కోర్సు ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ అండ్ పెటిసరి కోర్సుకు ఎస్.ఎస్.సి పాసైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. సర్టిఫికెట్ కోర్సు ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సుకు ఎస్.ఎస్.సి పాసైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కోర్సులకు వయోపరిమితి లేదని స్పష్టం చేశారు. కోర్సులు పూర్తయిన అనంతరం ఏపీ పర్యాటక శాఖ హెూటళ్లు, ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటళ్లోఉద్యోగాలు కల్పిస్తామని పేర్కొన్నారు. యువతీ యువకులకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం ఉందన్నారు. దరఖాస్తులను ఆగస్టు 25 లోగా తిరుపతిలోని కళాశాలకు పంపాలన్నారు. దరఖాస్తులు www.sihmtpt.org నుంచి పొందవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 9701343846, 9100558006, 9700440604 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. త్వరితగతిన అప్లై చేసుకొని ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఉపాధి పొందాలని ఏపీటీఏ సీఈవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రెవెన్యూ గ్రామ సహాయకుల నూతన కమిటీ ఎన్నిక



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** గ్రామ రెవెన్యూ సహాయకుల మండల నూతన సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వీఆర్ఏలు గ్రామస్థాయిలో రెవెన్యూ కార్యాలయంలోఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షునిగా మందల నరసింహులు, ఉపాధ్యక్షునిగా మాతంగి రాజా, మండల ప్రధాన కార్యదర్శిగా మాల్యవంతం రాంప్రసాద్, మండల కార్యదర్శిగా నారాయణ స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పలు గ్రామాలకు చెందిన వీఆర్ఏలను ఎన్నుకున్నారు.



చెన్నైలో శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణం వందే జగద్గురుం – ప్రతిభా పురస్కార్ గ్రహీతల కార్యక్రమంలో వారి యొక్క ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అనంతపురం అర్బన్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, తదితరులు పాల్గొని తిలకించారు

## జీవించినప్పుడే సత్యాన్ని గ్రహించండి



**బత్తలపల్లి, పబ్లిక్ టుడే :** మానవుడు జీవించినప్పుడే సత్యాన్ని గ్రహించాలని, ఎంత సంపాదించినా మరణానంతరం మన వెంట ఏవి తీసుకువెళ్ళమనే సత్యాన్ని గ్రహించాలని ధ్యాన గురువులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని హరిహర పిరమిడ్ ధ్యాన మందిరం నందు ధ్యాన గురువు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో ఆనంద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం సీనియర్ గురువులు నాగేంద్రమ్మ, వెంకటరెడ్డి, మున్ని లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదిమనవెంట రాదని మన జీవితంలో పుట్టినప్పటినుంచి మరణించేంతవరకు ఎంత సంపాదించినా, ఎంత కూడబెట్టినా శరీరం వదిలేటప్పుడు వీటిని తీసుకువెళ్లం అనే సత్యాన్ని తెలుసుకోవాలని హితోపదేశం చేశారు. ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చనిపోతూ ఏది తన వెంట తీసుకొని వెళ్లలేదనే సత్యాన్ని ప్రతి మనిషి తెలుసుకోవాలని వివరించారు. సత్యమార్గంలో ధర్మ మార్గంలో ధ్యానమార్గంలో జ్ఞానమార్గంలో ప్రయాణిస్తూ సత్యాన్ని తెలుసుకోవాలనే సత్యాలను బోధిస్తూ ధ్యాన జ్ఞానబోధ మానవునిలో కలిగిస్తున్నామన్నారు. అనంతరం ధ్యాన సాధనకు విచ్చేసిన ధ్యానులకు ముల్లగూరు రామానాయుడు, ముల్లగూరు వెంకటలక్ష్మి దంపతులచే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధ్యాన గురువులు నాగేంద్ర, మదనాపు కొండన్న, నెట్టెం నాయుడు, అశ్వర్థమ్మ, ముల్లగూరు సరోజ, యశోద, గోపాల్, మగ్గం నరసింహులు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# శనగలపై మార్కెట్ ఫీజు రాయితీ ఇవ్వండి

**ధర్మవరం, పబ్లిక్ టుడే :** రాయలసీమ దాల్ మరియు ఫ్రైడ్‌గ్రామ్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని కలసి ముఖ్యమైన వినతి పత్రాన్ని సమర్పించారు. రైతుల దగ్గర నుంచి లేదా మార్కెట్ యార్డ్ వెలుపల శనగలను కొనుగోలు చేసే సందర్భంలో మార్కెట్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి మరియు పశువుల మార్కెట్. రైతుల పొలాల్లో లేదా గిడ్డంగుల్లో కొనుగోలు చేసిన శనగలపై కూడా మార్కెట్. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కేరళల్లో ఇలాంటి కొనుగోళ్లపై ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని కూడా ప్రతినిధులు గుర్తు చేశారు. ఒక్కోదాల్ మిల్‌లో కనీసం 50 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఫీజు రాయితీ ద్వారా రైతులు, మిల్లర్లు, కార్మికులు అందరూ లాభపడతారని వారు వివరించారు. ఈ సందర్భంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ, రైతుల సమస్యల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసే సందర్భంలో అనవసరమైన రుసుములు విధించడం చట్టపరంగానూ సరికాదని, ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని ఆయన స్పష్టంచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను వెంటనే వ్యవసాయ



శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో చర్చించి, అవసరమైతే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి. సుబ్బయ్య, కొండ వెంకటనారాయణ, తలుపుల సురేంద్రనాథ్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత మోకాళ్ల శస్త్రచికిత్సలు



**ధర్మవరం, పబ్లిక్ టుడే :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నుండి మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులను బెంగళూరులోని వైదేహి ఆసుపత్రికి పంపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ భరిస్తుందని వెల్లడించారు. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్ధకత లభిస్తుంది. అవసరమైన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ప్రయత్నం ఒక కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేస్తారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి డాక్టర్లు సంజయ్, పవన్, లోకేష్ భరణి, సుంకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, ఓట్ల నరేంద్ర, భక్తవత్సలం, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి



**తాడిపత్రి, పబ్లిక్ టుడే:** యాడికి మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించి, త్వరగతిన పనులు పూర్తి చేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. ఆసుపత్రి నందు పనులు పూర్తయిన తర్వాత ఆసుపత్రి లోపల, ఆసుపత్రి ప్రాంగణం నందు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పనికిరాని వస్తువులు, సమయం అయిపోయిన మందులను ఎప్పటి కప్పుడు ఒక గదిలో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో పనులు జరుగుతున్న సమయంలో విలువైన వైద్య పరికరాలను భద్రపరచాలని, లక్షలు విలువైన పరికరాలు దుమ్ము దూళితో పాడవుతాయి కాబట్టి కొత్త పరికరాలు కొనాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వైద్యులకు తెలిపారు. అనంతరం అసంపూర్తిగా నిలిచిన వైద్యశాలను పరిశీలించి గతంలో ఎంత మేరకు నిధులు విడుదల అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మరియు సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**ధర్మవరం, పబ్లిక్ టుడే :-** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళలు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్న తీరు పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోదరీమణులుగా తమపై రక్షణ, ఆదరణ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలే సమాజానికి శక్తి. తల్లులుగా, అక్కాచెల్లెళ్లుగా, గృహిణులుగా, వృత్తి నిపుణులుగా ప్రతి రంగంలోనూ మహిళలు సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం, పబ్లిక్ టుడే:-** ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్‌షర్టులను మంత్రి ఆవిష్కరించారు. క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం, ఐకమత్యం పెంపొందుతాయని, యువత చురుకుగా క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ ను గత సంవత్సరం విజయవంతంగా నిర్వహించినట్లు మంత్రి గుర్తు చేశారు. అదేవిధంగా రెండో సీజన్‌ను మరింత విస్తృత స్థాయిలో, ఎక్కువమంది యువత పాల్గొనేలా, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించాలని తెలిపారు. తరువాత అదే వేదికపై మంత్రి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా లబ్ధి పొందిన 31 మంది అనారోగ్య బాధితులకు రూ. 15,13,747/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్య సహాయం అందుతున్నదని అన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యమని స్పష్టం చేశారు. అలాగే పేదలకు ఎప్పుడైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, క్రికెట్ కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, లీలావతి, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులను నబి రసూల్, అనిల్, గిరిరాజు నగేష్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మేరెడ్డిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో సంస్కృత శాసనం గుర్తింపు

## చరిత్రకారుడు మైనా స్వామి

**గోరంట్ల, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం లోని మేరెడ్డిపల్లిలోని శ్రీ వేణుగోపాలస్వామి గుడిలో సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు, విజయనగర సామ్రాజ్య కాలం తొలినాళ్ళకు చెందిన శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధి ముఖ మండపం లోని ఒక స్తంభంలో "శ్రీ గోపాలకృష్ణా య నమః శ్రీ" అనే ఏకవాక్య సంస్కృత శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు విలేకరులకు వివరించారు, సుందరమైన వేణుగోపాలస్వామి కొలువైన గర్భగుడి ముందు గల ముఖ మండపంలో నాలుగు స్తంభాలు శిల్పాలంకృతమై ఉన్నాయి. అందులో ఎడమవైపున గల మొదటి స్తంభంలో నరసింహ స్వామి శిల్పం కూర్చున్న విధంగా మలచారు,



కింది వైపున శ్రీమహావిష్ణువు శంఖు చక్ర గదాధరుడై నిలబడుకొని భక్తులకు అభయమిస్తున్నాడు. నరసింహ – విష్ణువు శిల్పాల మధ్య సంస్కృత శాసనం ఉంది. శాసనం నంది నాగరి లిపిలో ఉంది. శాసనలిపిని బట్టి సంగమ వంశానికి చెందిన ఒకటో దేవరాయలు లేదా రెండో దేవరాయలకు సంబంధించిన శాసనమై ఉండవచ్చునని మైనాస్వామి పేర్కొన్నారు, వాస్తవానికి మేరెడ్డిపల్లి చెరువు నిర్మాణం మరియు నీటి సరఫరా కాలువ తవ్వకం పనులను రెండో బుక్కరాయల శాసనం (సామాన్య శకం 1388) వివరిస్తున్నది, ఆ అచ్చ తెలుగు శాసనం కరావులపల్లి సుభాష్ పొలం గట్టున ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉంది. ఆ శాసనబండను పురావస్తు శాఖ ప్రదర్శనశాలకు తరలించి భద్రపరచాలని చరిత్రకారుడు విజ్ఞప్తి చేశారు.

# పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర, పబ్లిక్ టుడే..** మడకశిర నియోజకవర్గం లోనిఅవ ంరాపురం, గుడిబండ, మండలాల్లో జరిగిన పలు వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. అమరాపురం మండలం తమ్మడేపల్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పూజా కార్యక్రమంలో అదేవిధంగా, అమరాపురం పట్టణంలోని టీటీడీ కళ్యాణమండపంలో కోరేవు గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు సుజాత కుమారుడు మదన్ మోహన్ వివాహవేడుకలో అమరాపురం మండలం పుల్లి కుంట గ్రామానికి చెందిన డీలర్ నాగరాజు కుమారుడు వివాహ వేడుకల్లో అదేవిధంగా రోళ్ళలక్ష్మి ప్యాలస్ నందు జరిగిన గుడిబండ మండలం పూజారిపల్లి శ్రీరామప్ప కుమారుడు రవికుమార్ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని, నవ వధు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన

**తాడిపత్రి, పబ్లిక్ టుడే:** స్థానిక మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ముస్లీం షాదిఖానాలో ఆదివారం మీలాదున్నబి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ (ఈ.ఎన్.టి)కు విశేష స్పందన లభించింది. మహమ్మద్ ప్రవక్త 1500 సంవత్సరాల జయంతి ఈద్ మిలాదున్నబీ (స.అ) పర్వదినాన్ని పునస్కరించుకొని చంద్ర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అనంతపురం వారు ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నందు చెవి, ముక్కు, గొంతు, ఎండోస్కోప్ లకు సంబంధించి డాక్టర్ నిరంజన్ రెడ్డి వైద్య పరీక్షల ంనిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ సూపర్ డెంట్ అఫ్ పోలీస్ రోహిత్ కుమార్ చౌదరి, పట్టణ ఎస్ఐ షేక్ గౌస్ బాషా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హయత్ బాషా ఖాద్రీ మాట్లాడుతూ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అంద జేశా మని తెలిపాం. 16 మంది ఆపరేషన్‌కి అర్హు లయ్యారని తెలిపారు. ఈకా ర్యక్ర మంలో మీలాదున్నబీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ, పబ్లిక్ టుడే** :ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతుందని మంత్రి సవితమ్మ తెలిపారు, పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితమ్మ చేతుల మీదుగా పెనుకొండ నియోజకవర్గం లోని 34 మంది లబ్ధిదారులకు రూ. 19,52,195 లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. పార్టీలకు అ-తీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నార న్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో దాదాపు రూ. 3 కోట్లకు పైగా నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిం దన్నారు,అనంతరం చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రి సవితమ్మ కృతజ్ఞతలు తెలిపారు, గోరంట్ల మండలం లోని వడిగేపల్లి సరస్వతి 23,400 వేలు, గుమ్మయ్య గారిపల్లి శివప్ప 72,348 లు,మల్లాపల్లి మంజునాథ్ కు 86,658, గోరంట్ల జయమ్మ 30,000, వడిగేపల్లి శ్రీరాములు 95,257, కమ్మల వాండ్లపల్లి రంగప్ప 68,836, మల్లాపల్లి శ్రీధర్ 55,227, లిపరిగి మండలం1) మోద గ్రామానికి చెందిన గాయత్రి 20,464 2)బింధు నగర్ హిందూజ 20,464 3)పరిగి మారుతి ప్రసాద్ 1,30,000 4)కోడిగేపల్లి పూజిత 20,524 5)బింధు నగర్ అమృత 72,2956)కోనాపురం నాగరాజు 20,000 7)హొన్నంపల్లి సరస్వతమ్మ 35,350 పెనుకొండ మండలం1)కురుబావాండ్లపల్లి ప్రశాంత్ 56,346 2)పెనుకొండ లక్ష్మీనారాయణ 95,278 3)పెనుకొండ అశోక్ కుమార్ 31,0844)వెంకటరెడ్డి పల్లి అస్వర్తమ్మ 41870 5)నాగులూరు సిద్ధరామప్ప 50,000 6) కురుభవాండ్ల పల్లి తేజశ్రీ 48,0007) పెనుకొండ నాగరాజు కుమార్ 18,000 8) కోనాపురం హర్షవర్ధన్ 30,514 9) గుట్టూరు రామాంజనేయులు 25,43710) దుద్దేబండ తరుణ్ 20,000 రొద్దం మండలం1)నల్లూరు ఓబులేష్ 260,000 2)కోగిర చినరాయుడు 45,933 3)పాతర్లపల్లి లక్ష్మీ దేవమ్మ 93,556 4)చిన్నకోడపల్లి భార్గవి 39,729 5)చోలే మరి ఆంజనేయులు 43,700 సోమందేపల్లి మండలం1)చాలకూరు మల్లమ్మ 34,173 2)జూలకుంట నరసింహులు 30,541 3)పోలేపల్లి హనుమంతప్ప 68,734 4)సోమందేపల్లి ఉపేంద్ర 14,2871 5)సోమందేపల్లి పుష్పావతి 25,574 ...పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్,అనుమోలు హరి, ఛైర్మెన్ బెల్లాల చెరువు చంద్ర, రవిమోహన్, మనోహర్, నిమ్మల చంద్ర శేఖర్ తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర కుంచిటిగ..... వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ జీవో పత్రాన్ని

## అందుకున్న చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర ,పబ్లిక్ టుడే**..రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ జీవ పత్రాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి పట్టణ కన్వీనర్ నాగరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర కుంచిటిగ వక్కలిగరా కార్పోరేషన్ చైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ గౌడ్ కు ఘన సన్మానం: యు టి ఎఫ్



**మడకశిర, పబ్లిక్ టుడే**.:మడకశిర పట్టణంలోని రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ గుండుమల తిప్పేస్వామి ప్రియ సోదరుడు ఆదర్శ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీ గుండుమల చంద్రప్ప ను మడకశిర మండల యు టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మాలింగప్ప ,జోగప్ప ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా యు టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శి .నరసింహప్ప మాట్లాడుతూ నిరంతర కృషి, పట్టుదల, అంకితభావ కార్య దక్షత వంటి, అకుంఠిత దీక్షతో టిడిపి కార్యకర్తగా, నాయకుడిగా, ఎంపీటీసీ మెంబర్ గా,మండల కన్వీనర్ గా తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందించినందుకు నాటి కండక్టరే నేటి కార్పొరేషన్ చైర్మన్" లక్ష్మీ నారాయణ గౌడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు నియమించడం హర్షించదగిన విషయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. మూడ్ల గిరియప్ప, నరసింహమూర్తి, మహంతేష్, దేవరాజు, ఈరన్న నరసింహారాజు శివన్న రంగనాథ్ పాల్గొన్నారు.

## మైలేపల్లి వద్ద రెండు బైకులు ఢీ ఇద్దరు వ్యక్తులు మృతి

**ధర్మవరం,పబ్లిక్ టుడే** :- మైలేపల్లి గ్రామం వద్ద ఆదివారం రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ధర్మవరం పట్టణంలో బోయ వీధికి చెందిన మంజునాథ్,(25) కొత్తచెరువు మండలం మైలేపల్లి గ్రామానికి చెందిన నాగరాజు, (55) , అను వ్యక్తులు టూవీలర్లో ప్రయాణిస్తూ కొత్తచెరువు మండలం మైలే పల్లి గ్రామం సమీపంలో ఒకరినొకరు ఢీకొని నాగరాజు మరియు మంజునాథ్ లు మృతి చెందినారు. నాగరాజు వ్యవసాయం చేస్తాడు. నాగరాజుకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. నాగరాజు భార్య పేరు రామాంజినమ్మ. మంజునాథ్ కు ఇంకా పెళ్లి కాలేదు. మంజునాథ్ ధర్మవరం పట్టణము లో కుంకం వ్యాపారం చేస్తాడు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ధర్మవరం తరలించారు.

## బిఎస్ఎఫ్ జవాన్ కు పర్సును అందజేసిన హెడ్ కానిస్టేబుల్



**తాడిపత్రి, పబ్లిక్ టుడే**: గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ నందు కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన బిఎస్ఎఫ్ జవాన్ గణేష్ పోగొట్టుకున్న పర్సును ఆదివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ చెందిన హెడ్ కానిస్టేబుల్ బాబా మునవార్ అందజేశారు. బిఎస్ఎఫ్ జవాన్ తన భార్యా పిల్లలతో గుత్తికి పోవడానికి ఆర్. టీ. సి బస్ లో ప్రయాణం చేస్తుండగా తన పర్సు ఎక్కడో పడిపోయిందనుకున్నారు. ఆ పర్సు బస్టాండ్ డ్యూటీ లోనున్న హెడ్ కానిస్టేబుల్ బాబా మునవార్ కు దొరకడంతో, పర్సులోనున్న ఐడెంటిటీ తో చిప్పగిరికి గ్రామానికి ఫోన్ చేసి బి. ఎస్. ఎఫ్ జవన్ సెల్ నెంబర్ తెలుసుకొని జవాన్ ని పిలిపించి పర్స్ అందజేశారు.

## వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ ,నాగరాజు ఆధ్వర్యంలో" స్త్రీ శక్తి " పథకం ప్రారంభం



**అమరాపురం, పబ్లిక్ టుడే**..శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం వలస గ్రామంలో వలస పంచాయతీ టీడీపీ కన్వీనర్ బిఎస్ నాగరాజు ఆధ్వర్యంలో వలస బస్టాండులో ఆదివారం స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం), ప్రారంభించారు. సూపర్ సిక్స్ హామీ పథకంలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన స్త్రీ శక్తి పథకాన్ని మడకశిర నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఇటీవల మడకశిర పట్టణంలో ప్రారంభించారు. ఈ మేరకు హిందూపురం టు అగ్రహారం కు వచ్చే ఆర్టీసీ బస్సుకు ఆదివారం సాయంత్రం మహిళలచే పూజలు నిర్వహించి ఈ పథకాన్ని పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించారు ఈ సందర్భంగా వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆడపడుచుల కళ్ళల్లో ఆనందం చూడడానికే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మడకశిర నియోజకవర్గంలో తిరిగే బస్సుల్లో గ్రామీణ ప్రాంతంలోని ఆడపడుచులు తిరగడానికి అవకాశం దొరికిందన్నారు . ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండలం మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ డీలర్ రాధాకృష్ణ ఆయకట్టు సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి శివన్న యాదవ్ ఉపాధ్యక్షులు రుద్రప్ప బూత్ ఇంచార్జ్ కుమార్, తిమ్మారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు వలస గ్రామంలోని ఆడపడుచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు. స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యాడికి కాలువకు జలహారతినిచ్చిన ఎమ్ఎల్ఎ జెసి అష్మిత్ రెడ్డి



**తాడిపత్రి, పబ్లిక్ టుడే**: యాడికి కాలువకు ఆదివారం మహిళలతో కలిసి కాలువకు శాసనసభ్యులు అష్మిత్ రెడ్డి జలహారతినిచ్చారు. మండల కేంద్రమైన యాడికిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు యాడికి కాలువకు నీరు రావడంతో తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులతో కలిసి యాడికి కాలువను పరిశీలించారు. యాడికి కాలువకు నీరు రావడంతో స్థానిక రైతులు భూగర్భ జలాలు పెరుగుతాయని ఆనందం వ్యక్తం చేశారు. జెసి అష్మిత్ రెడ్డి సొంత నిధులతో ముందస్తు చర్యలు చేపట్టి, 25 కిలోమీటర్లు కాలువలో పూడికతీత పనులు చేపట్టడంతో వర్షాలకు కాలవ పారుతోందని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా జెసి అష్మిత్ రెడ్డికి యాడికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సింగల్ విండో అధ్యక్షులు గణేష్



**అమరాపురం ,పబ్లిక్ టుడే**..అమరాపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మంజన్న నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమానికి అమరాపురం మండలం సింగల్ విండో అధ్యక్షులు గణేష్ హాజరై సత్యనారాయణ స్వామి వ్రతానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై బి హళ్లి పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ



**మడకశిర, పబ్లిక్ టుడే**..మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప రాష్ట్ర కార్యదర్శి వైసీ.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మడకశిర,మండలం వైబి హళ్లి పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మడకశిర రూరల్ అబ్జర్వర్ మధుమతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని కూటమి ప్రభుత్వం మోసాన్ని ఎండబెట్టడానికి వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామాల్లో కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ అనుబంధ విభాగాల అధ్యక్షులు రంగే గౌడ్,రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీసీల అధ్యక్షులు నరసింహ,బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్, ఎంపీపీ కవితా సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చేర్మెన్ జయపదమ్మ హనుమంతు, కదిరేపల్లి సర్పంచ్ మూర్తి, మెలవాయి సర్పంచ్ రంగనాథ్, స్థానిక ఎంపీటీసీ, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, సోషల్ మీడియా కోకన్వీనర్ నాగేష్, సీనియర్ నాయకులు వైసీ,బాలకృష్ణారెడ్డి,జిల్లేడు గుంట మంజునాథ్, నాగభూషణ్ రెడ్డి, టీడీపల్లి రంగనాథ్, నరేష్ రెడ్డి,ధను,మల్లి నాయకనహళ్లి బాలు, దొడ్డయ్య,గుర్రపుకొండ రాజశేఖర్,నాగభూషణ,లక్ష్మీనారాయణ, తురక వాండ్ల పల్లి రవికుమార్,యువ నాయకులకు మంజు నాథ్, దేవరాజు,అశ్వత, రాఘవేంద్ర, ఎంపీటీసీలు సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధర్మవరంలో ఉగ్రవాద అనుమానితుడి అరెస్టుపై మంత్రి సత్య కుమార్ స్పందన



**ధర్మవరం, పబ్లిక్ టుడే** :- శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. మంత్రి మాట్లాడుతూ, కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత పట్టణం. ఇక్కడ సామాజిక సౌహార్దాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయి. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయి. అప్పటి వరకు ఊహాగానాలకు లొంగకుండా, సహనంతో ఉండాలని అందరినీ కోరుతున్నాను. అంతేకాక, ధర్మవరం ప్రజల భద్రత, సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మంత్రి యాదవ్ పునరుద్ఘాటించారు.

# అసత్య.. కథనాలు రాయడం తగదు



**పుట్టపర్తి,పబ్లిక్ టుడే**:మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పై సాక్షిలో వచ్చిన కథనంపై కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టరేట్లో స్వాతంత్ర సమరయోధులు గౌతు లక్ష్మన్న కి నివాళులర్పించే కార్యక్రమానికి అక్కడికి వి చ్చేసిన వారితో గౌతు లక్ష్మన్న దేశ స్వాతంత్రం కోసం ఉద్య మించిన తీరు అలాగే ఆయన ఉద్యమ స్ఫూర్తిని మాజీ మంత్రి పల్లె కొనియాడారు. అక్కడే కలెక్టర్ మీటింగ్ హాల్లో కలెక్టర్ కూర్చి పక్కన కుర్చీ వేసుకొని కూర్చుని అక్కడికి వచ్చిన వారి సమావేశంలో మాట్లాడరన్నారు. అంతే తప్ప తప్ప సాక్షి పేపర్లో ఇతర పేపర్లలో రాసినట్టుగా కలెక్టర్ కుర్చీలో కూర్చోలేదన్న సంగతి కళ్ళు తెరిచి చూస్తే మంచిదని హితవు పలికారు. అక్కడ స్పష్టంగా కలెక్టర్ కుర్చీ పక్కన వేరే కుర్చీని వేయించుకొని సమావేశం జరిపినట్లు స్పష్టంగా కనిపిస్తుంటే ఇలా అసత్య కథనాలు రాయడం మీకు తగునా అని తీవ్రంగా విమర్శించారు. అయినా సాక్షి ఇతర పత్రికలు ఏదో విధంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పై బురద జల్లి అబాండాలు వేయ దం మే పనిగా పెట్టుకొని ఇలాంటి వార్తలు రా య దం వల్ల పత్రికా వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పో యే ప రిస్థితులు వ స్తాయన్న సంగతి గుర్తెరిగి మన లుకోవా లన్నారు.

# పల్లె ఉమాకు ఘనంగా నివాళి

**పుట్టపర్తి, పబ్లిక్ టుడే**: మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా జయంతి వేడుకలు అనంతపురంలో ఘనంగా నిర్వహించారు, రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా ఘాట్ వద్ద ఆదివారం కీశే. పల్లె ఉమా జయంతి సందర్భంగా మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాల సంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,మాజీ మంత్రి వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ఆయన సతీమణి సౌభాగ్యరాణి ,మనుమడు,మనుమరాలు వియాన్ , వన్స్ లు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు, వీరితో పాటు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దు పార్టీ లక్ష్మీనారాయణ పల్లె కుటుంబ సభ్యులు, బంధువులు ,బాలాజీ ఎడ్యుకేషన్,పివికెకే విద్యాసంస్థల ఉద్యోగులు, సిబ్బంది పల్లె ఉమా జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా పేదలకు చేసిన సేవలు ఎనలేనివని పలువురు ఉద్యోగులు సిబ్బంది కొని యాడారు, అనంతపురం నగరంలో పివికే ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగులు సిబ్బంది మరియు బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో పల్లె ఉమా జ యంతి సందర్భంగా పలు వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ ఆసు పత్రులు నగరంలోని పలుచోట్ల పేదలకు పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేశారు,అదేవిధంగా పుట్టపర్తి నియో జకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో టిడిపి శ్రేణు లు పెద్ద ఎత్తున కీర్తిశేషులు పల్లె ఉమా గారి జయంతి సం దర్భంగా ఆదివారం టిడిపి శ్రేణులు ,పల్లె అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పల్లె ఉమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పల్లె ఉమా పుట్టపర్తి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలను ఆదుకున్నారని వారు గుర్తు చేశారు. భవిష్యత్తులో పల్లె ఉమా ట్రస్ట్ ద్వారా వారి కుటుంబ సభ్యులు నియోజవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. పుట్టపర్తి బుక్కపట్నం నల్లమాడ ఓడి చెరువు మమడగురు మండలాల్లో పల్లె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



## గాలి మరల ఏర్పాటుకు కృషి చేయండి



**మడకశిర, పబ్లిక్ టుడే**: నియోజకవర్గం లో గాలి మరల ఏర్పాటుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విస్టాస్ కంపెనీ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలిసి గాలి మరల నమూనాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కడప, బద్వేల్, కర్ణాటక లోని చిత్తదుర్గ, కొప్పల తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేశారని అదే కంపెనీని సత్యసాయి జిల్లాలో ఏర్పాటు చేయాలని ప్రతినిధులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికలతో మాట్లాడి తెలియజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెస్టాస్ కంపెనీ మేనేజర్ డి మంజునాథ్, డి ఎం హయాన్స్, హరి కృష్ణ, గురులింగ, లింగ యాదవ్ పాల్గొన్నారు.

## కృష్ణుడు వేషధారణలో రియాన్ మిహిరాన్

**నార్పల పబ్లిక్ టుడే**: బెల్జియంలో నివసిస్తున్న భారతీయులు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు కృష్ణ వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. ఈ నేపథ్యంలో జనగాని భారత్వజ్, శ్వేత దంపతుల కుమారుడు రియాన్ మిహిరాన్ కు కృష్ణుడు వేషధారణ వేసి బెల్జియం దేశంలో సందడి చేశారు. విదేశాల్లో ఉన్నప్పటికీ మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. శ్రీకృష్ణుని లీలలు, ఉపదేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని వారి తల్లి తండ్రులు కొనియాడారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**బత్తలపల్లి, పబ్లిక్ టుడే** : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమం జరుగును అని తహసీల్దార్ స్వర్ణాలతో ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం తహసీల్దార్ స్వర్ణాలత విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖ అధికారులు హాజరై ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. మండలంలోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే వినతి పత్రాల రూపంలో ఇవ్వాలని వాటి పరిష్కార మార్గాన్ని చూపుతామని తహసీల్దార్ స్వర్ణలత తెలిపారు.

## డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ప్రతాప్ ఏకగ్రీవం

**బత్తలపల్లి, పబ్లిక్ టుడే** : ధర్మవరం డివిజన్ పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా బత్తలపల్లికి చెందిన అక్కిం ప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి రావి విజయ శేఖర్ నాయుడు, ఎన్నికల పరిశీలకులు లెక్కల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా అక్కిం ప్రతాప్, ఉపాధ్యక్షులుగా కరుణ శ్రీ, ప్రధాన కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా సుదర్శన్ రెడ్డి, సభ్యులుగా అబ్దుల్ నబీ, గోపాలకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారి చేత ఎన్నికల అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన అధ్యక్షులు అక్కిం ప్రతాప్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, వారి హక్కుల పరిరక్షణకు పోరాడతానని తెలిపారు. ఇందుకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు సహచర ఉద్యోగులతో పాటు పలువురు శ్రేయోభిలాషులు, స్నేహితులు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు శ్రీనివాసులు, మల్లికార్జున, విజయ భాస్కర్ రెడ్డి, రామకిషోర్, హరిబాబు, అల్లా ప్రకాష్, రామకృష్ణ తదితర పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

